TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 సంచిక :137 prajadivvs57@gmail. com బుధవారం 8 ఏప్రిల్ 2026 ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ పేజీలు : 4 వెల : 3/-



# బాసర విస్తరణ పనులు ప్రారంభించిన రేవంత్

225 కోట్లతో అధునాతనంగా పునర్నిర్మాణం

ఆధునీకరణ పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన

ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహణ

మనవడికి అక్షరాభ్యాసం చేయించిన సిఎం

నిర్మల్ జిల్లా బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఆలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. తర్వాత ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. రూ.225 కోట్ల అభివృద్ధి పనులకు ..మిగతా 2లో





ఆదిలాబాద్‌కు

## గోదావరి నీళ్లు తీసుకొస్తా

తుమ్మడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి

ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన

పిప్రిలో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

2




పీపుల్స్ మార్చ్ హామీలకు

## కార్యరూపం

హామీలను అమలు చేసిన ఘనత మాది

మాకు వ్యక్తిగత ఎజెండా లేదన్న భట్టి విక్రమార్క

జమిలి ఎన్నికలు.... యూనిఫామ్ సివిల్ కోడ్

# దేశంలో అమలు కోసం వేగంగా అడుగులు వేస్తున్నాం

ప్రధాని మోడీ

ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలపై చర్చల్లో సానుకూల పురోగతి

చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

2029లో జరిగే అసెంబ్లీ లోక్ సభ ఎన్నికల్లో అమలు చేసి తీరుతాం

బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దుచేసి, అభివృద్ధి చెందిన భారత్ గా నిలబెట్టాం

పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రధాని మోడీ




భారతీయ జనతా పార్టీ కీలక ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం, ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని, సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని పేర్కొన్నారు. భాజపా 47 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశాన్ని 1994లోనే భారతీయ జనతా పార్టీ లేవనెత్తిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. 2029లో జరిగే లోకసేభ, అసెంబ్లీ ఎన్నికలకు జరిగే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు వంటి ఎన్నో అణచివేతలను భాజపా కార్యకర్తలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉత్సాహపరిచేలా పలు అంశాలను పేర్కొన్నారు. మన కార్యక్రమం చురుగ్గా ముందుకెళుతోంది. ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలపై తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి. మంచి పురోగతి కనిపిస్తోంది. అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి భాజపా కట్టుబడి ఉంది. బ్రిటీష్ ..మిగతా 2లో

అమరావతి బిల్లుకు.....

## రాష్ట్రపతి ఆమోదం

గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన న్యాయ మంత్రిత్వ శాఖ



రాజధాని అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు-2026 సోమవారం రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. లోక సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ఆమోదం తెలపనున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లుకు పార్లమెంట్ ఇటీవల ఆమోదం పొందిన తెలిపిన విషయం తెలిసిందే. సుమారు ఐదు గంటల పాటు లోక్ సభ, రాజ్యసభల్లో బిల్లుపై చర్చలు జరిగాయి. ఎలాంటి సవరణలు లేకుండానే బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ఉభయ సభల ఆమోదం తర్వాత లోకసేభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపింది. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి పరిశీలనలో ..మిగతా 2లో

## తొమ్మిది మంది పోలీసులకు ఉరిశిక్ష




తమిళనాడులో తండ్రీకొడుకుల లాకప్‌డెత్ కేసు

ఉరిశిక్ష ఖరారు చేసిన మదురై కోర్టు

2

# జీవితంలో వ్యాయామం భాగం కావాలి




ప్రజారోగ్యంపై వాకథాన్

జెండా ఊపిన మంత్రి దామోదర

శారీరకంగా ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగా దృఢంగా ఉండగలమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ మేరకు పీవీ మార్గ్ జలవిహార్ నుంచి హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వరకు ఏర్పాటు చేసిన వాకథాన్‌ను ..మిగతా 2లో



బంజారా నేతలకు

## తగిన ప్రాధాన్యత

మాజీ ఐపిఎస్ డిటి నాయక్‌తో కవిత భేటీ

ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా సోమవారం బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ ..మిగతా 2లో

నీటిని దాచుకోవడం

# నేర్చుకోవాలి

భూమిలో నీరు ఇంకితేనే సేద్యానికి సాధ్యం

నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలి.. నీటి భద్రతలో రైతులు భాగస్వామ్యం కావాలి

మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తున్నాం

'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత'లో సిఎం చంద్రబాబు



బ్యాంకల్లో నగదు దాచుకున్నట్లు మనం నీటిని భూమిలో దాచుకోవాలని రాష్ట్ర ప్రజలకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుని చ్చారు. నీటి బొట్టు విలువ ప్రతి ఒక్కరూ గ్రహించాలని సీఎం చంద్రబాబు కోరారు. భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలన్నారు. అనంతపురం జిల్లా యాడికిలో చంద్రబాబు పర్యటించారు. 'నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో సమావేశమయ్యారు. వర్షపు నీటి విలువ రాయలసీమ రైతులకు బాగా తెలుసని అన్నారు. నీటిని సంరక్షించుకోవడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామని స్పష్టం చేశారు. పరిగెత్తే నీటిని నిలబెట్టాలి..

ఓటర్ జాబితా

# అప్‌డేట్‌కు గడువు

సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం

పశ్చిమ బెంగాల్

ఓటరు లిస్ట్ అప్‌డేట్‌కు సుప్రీం కోర్టు ఒకరోజు గడువు విధించింది. రాష్ట్రంలో నిర్వహించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను పునఃపరిశీలించాలని ప్రత్యేక విస్తృత పునర్విచారణ ..మిగతా 2లో



# బాసర విస్తరణ పనులు ప్రారంభించిన రేవంత్

మొదటి పేజీ తరువాయి...

శ్రీకారం చుట్టారు. బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయాన్ని పునరభివృద్ధి చేసేందుకు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ ప్లాన్‌లో ఆలయ రీడెవలప్‌మెంట్ నమూనాలోని ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసింది. దక్షిణ భారతదేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయం.. అక్షరాభ్యాసాలకు ఆలవాలమైన క్షేత్రం పునఃనిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షితో ప్రతిష్ఠతమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకు అనుగుణంగా సమున్నతమైన రాజగోపురం.. కోనేరు ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లను కేటాయించింది. పునః నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దక్షిణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు.. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారని ప్రశస్తి. ఆ సమయంలో స్వయంగా ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహాలకి, మహాకాళి అమ్మవార్ల మూర్తులను ప్రతిష్టించారనేది స్థల పురాణం.. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది. జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం, ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు గర్భాలయం, అర్ధ మండపం, రాజగోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు వారి సూచనలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఆలయంలో ప్రతి నిర్మాణాన్ని శిలలతో చేపట్టనున్నారు. 6 వేల మంది భక్తులకు అన్ని వసతులతో 70 వేల చదరపు అడుగులతో క్యూ కాంప్లెక్సలు, 200 మంది ఏకకాలంలో కూర్చొని ధ్యానం చేసుకునేలా ధ్యాన మందిరం, 20 వేల చదరపు అడుగుల వైశాల్యంతో వంటశాల, భోజన శాలలు, ప్రసాద పంపిణీ కేంద్రం, ఈశాన్య దిక్కున కోనేరు తూర్పు దిక్కున ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా అద్భుతమైన తోరణాలు, సమాచార కేంద్రం, దేవాలయానికి ఉత్తర, తూర్పు దిక్కుల్లో రోడ్ల అభివృద్ధి, దేవాలయం నుంచి ఆవతలి వైపు వెళ్లేందుకు అండర్ పాస్, ఆవతలి వైపున సోలార్ రూఫ్‌టాప్‌తో వాహనాల పార్కింగ్, దేవాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన మొక్కలతో పుష్పవనం పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాంగణం ఆవల హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. భవిష్యత్‌లో ఆలయం వెనుక భాగం భారీ వృక్షాలతో ఆలరారేలా మొక్కలు నాటనున్నారు.. గోదావరి నది పుష్కరాలు వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభంకానున్నాయి. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలకు బాసర గోదావరి తీరానికి చేరకుంటారు. వారికి అవసరమైన అన్ని వసతులు ప్రస్తుత మాస్టర్‌ఎ-లాన్‌లో భాగంగా చేపట్ట నున్నారు. ఏ ఒక్క భక్తుడు ఇబ్బంది పడకుండా అదే సమయంలో ఆలయ సంప్రదాయాలు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## మే 31 వరకు ఇజ్రాయెల్‌కు
# విమాన సర్వీసులు నిలిపివేత

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. మే 31 వరకు ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌కు వెళ్లే ఓసర్వీసులను, అక్కడి నుండి వచ్చే అన్ని విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ప్రయాణికులు, విమాన సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా వెల్లడించింది. ఈ కాలంలో ప్రయాణానికి ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న వారికి పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని, లేదా ఒకసారి ఉచితంగా ప్రయాణ తేదీని మార్చుకునే వెసులుబాటు కల్పిస్తామని ప్రకటిచింది. మే 31 తర్వాత అప్పటి పరిస్థితులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది.

# ఆదిలాబాద్‌కు గోదావరి నీళ్లు తీసుకొస్తా

**తుమ్మిడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం**

**బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి**

**ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన**

**పిప్రిలో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి**

గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశర్వం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టను నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్భందాలకు వ్యతిరేకంగా పోరాడి అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులు గా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్భంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపి గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది మంది పోలీసులకు
# ఉరిశిక్ష

**తమిళనాడులో తండ్రీకొడుకుల లాకప్‌డెత్ కేసు**

**ఉరిశిక్ష ఖరారు చేసిన మదురై కోర్టు**

చెన్నై ఏప్రిల్ 6(నిఘా న్యూస్)

లాకప్ డెత్ కేసులో మధురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాధ్యులైన 9మంది పోలీసులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పుని ఇచ్చింది. తమిళనాడులోని తూతుకుడి జిల్లా సాతాన్‌కుళంకు చెందిన తండ్రీ కుమారుల లాకప్ డెత్ కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తొమ్మిది మంది తమిళనాడు పోలీసులకు మరణశిక్ష విధించింది. 2020 జూన్ 19న లాక్ డౌన్ సమయంలో అనుమతించిన సమయానికి మించి మొబైల్ షాప్ నడిపారన్న ఆరోపణలతో యజమాని జయరాజ్, ఆయన కుమారుడు బెనిక్సను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కస్టడీలో ఉన్న వారిని తీవ్రంగా హింసించడంతో ఇద్దరూ చనిపోయారు. ఈ ఘటనకు పాల్పడిన తొమ్మిది మంది పోలీసులపై ఉన్నతాధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. కొవిడ్ కారణంగా 2020లో దేశవ్యాప్తంగా లాకడౌన్ విధించిన విషయం తెలిసిందే. అదే ఏడాది జూన్ 19న లాకడౌన్ సమయంలో అనుమతించిన దానికంటే ఎక్కువ సేపు మొబైల్ షాప్ తెరిచి ఉంచినందుకు స్థానికవ్యాపారి జయరాజ్, అతడి కుమారుడు బెనిక్సలను పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరినీ సత్తాన్‌కులం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఆ తర్వాత జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. జూన్ 23న కొన్ని గంటల వ్యవధిలో ఇద్దరూ మరణించారు. పోలీసులు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టి హింసించడం వల్లే వారు చనిపోయారని కుటుంబసభ్యులు ఆరోపించారు. దీంతో ఆ సమయంలో డ్యూటీలో పోలీసులను సీబీఐ అధికారులు అరెస్టు చేసి, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో తండ్రీ కుమారులపై పోలీసులు మోపిన అభియోగాలు కూడా అబద్ధమని తేలింది. ఈ కేసులో ఒక మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం కీలకంగా మారింది. తండ్రీకొడుకులపై రాత్రంతా దాడి జరిగిందని, స్టేషన్‌లోని బల్లలు, లాఠీలపై రక్తపు మరకలు ఉన్నాయని ఆమె వెల్లడించింది. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు సీసీటీవీ రికార్డింగ్‌లు ప్రతిరోజూ ఆటోమేటిక్‌గా డిలీట్ అయ్యేలా పోలీసులు సెట్ చేసినట్లు అధికారులు గుర్తించారు. పోలీసులు పెట్టిన హింస వల్లే తండ్రీకుమారులు మరణించినట్లు ధ్రువీకరించారు. నాటి నుంచి ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది.

# జీవితంలో వ్యాయామం భాగం కావాలి

మొదటి పేజీ తరువాయి...

మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. వాకథాన్‌లో పాల్గొన్న వారితో కలిసి మంత్రి జలవిహార్ నుంచి హెచ్ఎండీఏ గ్రౌండ్స్ వరకు నడిచారు. కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ జీవితంలో వ్యాయామాన్ని భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ వారం రోజుల పాటు ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు.


# బంజారా నేతలకు తగిన ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి...

అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

# నీటిని దాచుకోవడం నేర్చుకోవాలి

మొదటి పేజీ తరువాయి...



నీటిని నిల్వ చేయాలి.. జలాశయాలు నింపేందుకు ప్రయత్నించాలన్నారు. ఇంకుడు గుంతలు, చెక డ్యామ్‌లు, తుంపర సేద్యం, సూకసేద్యం వంటివి గతంలో చేపట్టామని చంద్రబాబు వివరించారు. నీటి కుంటలు, కాలువలు, చెరువుల్లో మట్టి తీసి పొలాల్లో వేశామని ఏపీ సీఎం గుర్తు చేశారు. నీటి భద్రతా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని రైతులు, సాగునీటి సంఘాలకు సూచించారు. మైక్రో ఇరిగేషన్‌లో తాము చేసింది.. దేశం మొత్తం అనుసరించిం దని అన్నారు. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌లో రూ.1,031 కోట్లు ఖర్చు చేస్తూ దేశంలో నంబర్ వన్‌గా ఉన్నామన్నారు. గతంలోనే ఇంకుడుగుంతలు, పంటకుంటలు తవ్వించాం. ఎన్టీఆర్ జలసిరి, నీరు-మీరు, నీరు ప్రగతి తీసుకువచ్చాం. మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. రాయలసీమలో 63 శాతం పంటలను మైక్రో ఇరిగేషన్ కిందికి తీసుకొచ్చాం. మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ వల్ల రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా తయారైంది. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తి చేస్తాం. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. నీటిని నిల్వ చేసుకుంటే చాలు.. అదే సంపద సృష్టిస్తుందని చంద్రబాబు అన్నారు. గత ఏడాది వేసవి ముందు 8, వేసవి తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో గతంలో 13 మీటర్ల మేర ఉంటే.. ప్రస్తుతం అవి 11 మీటర్లే ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం కంటే ముందు 6 మీటర్ల లోతు, ఆ తర్వాత 3 మీటర్ల కంటే తక్కువగా నీరు చూడాల్సి ఉందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అలా చేయగలిగితే రాష్ట్రంలో నీటి ఎద్దడి అనేది ఉండదన్నారు. రాయలసీమలోనూ ప్రతీ ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు నీరు అవసరమవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలకు 28, తాగు నీటికి 158 టీఎంసీల చొపన మొత్తంగా 1,300 టీఎంసీల వరకూ మనకు అవసరం అవుతాయని వివరించారు. ఈ ఏడాదిలో 74 టీఎంసీల నీరు అనంతపురం వరకూ తీసుకు వచ్చామని ఆయన గుర్తు చేశారు. గత పాలకులు మనకు అడ్రస్ లేకుండా చేశారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నిపలు చెరిగారు. ఇపడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారని.. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం అని పేర్కొన్నారు.మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని వైకాపాపై సీఎం చంద్రబాబు విరుచుకుపడ్డారు. వారికి మావిగన్ పిచ్చి ముదిరిందని మండిపడ్డారు. రాష్ట్రంపై పగబట్టారు.. ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అమరావతి దేవతల రాజధాని.. పేరు పలికితే పుణ్యం వస్తుంది. అమరావతి పేరు పలకడం ఇష్టం లేకపోతే ఇంట్లోనే ఉండండి. రాష్ట్రానికి ఒకే రాజధాని.. అది అమరావతి అని సీఎం స్పష్టం చేశారు. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు రాజధాని అమరావతికి మద్దతు పలికాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఒక్క దిక్కు మాలిన వైసీపీ మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిచ్చి ముదిరి మావిగన్ అనే పేరు తెరపైకి తెచ్చారని వైసీపీ అధినేతపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. రాజధాని అమరావతి అని పలకడానికి కూడా ఇష్టం లేని వ్యక్తులు మావిగన్ అంటున్నారని సీఎం చంద్రబాబు వ్యంగ్యంగా అన్నారు. బాబాయిని చంపి తన చేతిలో కత్తి పెట్టిన వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారంటూ వైసీపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎండగట్టారు. రాజధాని అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. అవి చూసి సహించలేకే ఈ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపోతున్నారని వైసీపీ నేతల తీరుపై ఏపీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. దేవాలయాలపై దాడులు చేసి తిరిగి ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తున్నారంటూ వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జలధారతో ప్రతి ఎకరానికీ జలహారతి ఇచ్చేలా కార్యాచరణ చేపడదామని ప్రజలకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, స్థానిక నేతలు పాల్గొన్నారు.



# ఉప్పల్ హిల్స్ కురుమనగర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,రజిత రెడ్డి ఉప్పల్ హిల్స్ లో విస్తృతంగా పర్యటించారు. ఉప్పల్ హిల్స్ కాలనీ,సమాధాన్ సొసైటీ,కురుమనగర్ లో కోటి 72 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు,72 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు.ఉప్పల్ హిల్స్, కురుమనగర్ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. తొందరలోనే సీసీ రోడ్లు పనులు పూర్తి చేస్తామని రజితరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గం నవీన్ ,అబ్బయ్య ,సుధాకర్ యాదవ్,గోవింద్ కుమారస్వామి,శ్రీనివాస్ రెడ్డి ,సల్లా ప్రభాకర్ రెడ్డి,మహేందర్ , సుధాకర్ యాదవ్, గోవింద్ కుమార్ రాజు చారి,శ్రీనివాస్ గౌడ్,గోవిందు, ఎం. సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ చారి,అక్కు రవి,టి శ్రీనివాస్ రెడ్డి , పి మహేందర్, కే బీరయ్య, అమృత రాజ్ కుమార, అమృత రమేష్, కే రమేష్ యాదవ్, కే. మధు, గోవింద్ కొమురయ్య, స్వామి, గోవిందు, ఎం సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ చారి,కే బీరయ్య, విమల్, హుస్సేన్ కుమార్ వెంకటేష్ ఆటో చందు, పూల చందు, శ్రీనివాస్ నరేష్, ,కే రాజు, కేసని మల్లేష్, సందీప్, నరసింహ గౌడ్, మల్లయ్య, ఎల్లయ్య, కృష్ణ, కే రమేష్ యాదవ్, కే మధు, గోవింద్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలు.... యూనిఫామ్ సివిల్ కోడ్
# దేశంలో అమలు కోసం వేగంగా అడుగులు వేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి...

కాలం నాటి చట్టాలను రద్దు చేశాం. కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. జనరల్ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటివి చేపట్టాం అని ప్రధాని మోదీ అన్నారు. 'ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని చాలా మంది వాదించారని, కానీ దాన్ని చేసి చూపించామని ప్రధాని మోదీ అన్నారు. ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని భావించారని, కానీ రద్దు చేసి చూపించామని అన్నారు. అలాగే, ఎన్డీయే కూటమి కూడా 25 ఏళ్లు పూర్తి చేసుకుందని ప్రధాని మోదీ అన్నారు. ప్రజల కోసం, జాతి ప్రయోజనాల కోసం ఈ కూటమి పనిచేస్తోందన్నారు.

## అమరావతి బిల్లుకు.....
# రాష్ట్రపతి ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

ఉంది. రాజ్యగ నిబంధనల ప్రకారం న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం రాష్ట్రపతి సంతకం చేశారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత హిందీ, ఆంగ్ల భాషల్లో గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది.

# పీపుల్స్ మార్చ్ హామీలకు కార్యరూపం

అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఎన్నో హామీలు ఇస్తుంటారని, కొందరు అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాము అలాంటివాళ్లం కాదన్నారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు. పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీల అమలుపై జీవోలు జారీ చేశాం. ఇవాళే రూ.1,238 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశాం. ఒకే విడతలో రుణమాఫీ చేసి రూ.22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం. ఇన్ని పథకాలు, హామీలు ఎలా అమలు చేయగలుగుతున్నారని ఇతర రాష్ట్రాల నేతలు అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో పుట్టడం అదృష్టంగా ప్రజలు భావించే పరిస్థితులు ఉండాలని భావించాం. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ.5 లక్షలతో ఇందిరమ్మ బీమా పథకం తీసుకొచ్చాం. రైతు కుటుంబాల నుంచి వచ్చిన మాకు పేదల కష్టాలు, అవసరాలు తెలుసు. ప్రజల సంక్షేమం తప్ప మాకెవరికీ వ్యక్తిగత ప్రయోజనాలు లేవని భట్టి విక్రమార్క అన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి

**నాటి నేతలు నేటి మోడీతో మరింత బలోపేతం**

**47వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పవన్**

బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బీజేపీ ముందుకు వెళ్తోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోదీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# ఓటర్ జాబితా అప్‌డేట్‌కు గడువు

మొదటి పేజీ తరువాయి...

ట్రైబ్యునల్స్‌ను ఆదేశించింది. ఓటరు లిస్ట్ నుంచి పేర్లను తొలగించడానికి న్యాయాధికారులు ఇచ్చిన కారణాలతో సహా మొత్తం పత్రాలను పరిశీలించి, నిష్పక్షపాతంగా విచారణ జరపాలని సూచిం చింది. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపునకు వ్యతిరేకంగా దాఖలైన అప్పీళ్లను నిర్ణయించేందుకు ట్రైబ్యునళ్లు అనుసరించాల్సిన విధానాలను సూచించేందుకు.. ముగ్గురు మాజీ న్యాయమూర్తులతో ఒక ప్యానల్ ఏర్పాటు చేయాలని కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంఆదేశించింది.

# వేములవాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

**- న్యాయవాదులు ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలు: న్యాత నవీన్**

**- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 07** నూతనంగా ఎన్నికైన వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు మరియు కార్యవర్గ సభ్యులకు వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ సమాజానికి న్యాయం అందించడంలో, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించే న్యాయవాదులు, సమాజ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచి కలిసి పనిచేయాలని కోరారు.ప్రజల సమస్యల పరిష్కారంలో యూత్ కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుందని, న్యాయవాదుల సహకారంతో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా ప్రజా సేవలు అందించగలమని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు అక్కి సునీల్, ముస్లిం మైనార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ పాషా, సందెల శశి కుమార్, గుడిసె శ్రీనివాస్, బడుగు శశికుమార్, దయ్యాల జాన్, బడుగు ప్రదీప్, గసికంటి అజయ్, రోహిత్, మ్యాదరి జాన్, ప్రణీత్, ప్రేమ్, మల్లేష్‌లతో పాటు పలువురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, ఏజీపీలు మరియు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న సోడా వ్యాపారి: రూ. 1.18 లక్షల బంగారు బ్రేస్‌లెట్ యజమానికి అందజేత



**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 07** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ క్షేత్రంలో ఓ సోడా వ్యాపారి తన నిజాయితీని చాటుకొని అందరి ప్రశంసలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన రంపిస ప్రణయ్ అనే భక్తుడు మంగళవారం శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకుని బయటకు వస్తుండగా, ఆయన చేతికి ఉన్న బంగారు బ్రేస్‌లెట్ ఆలయం ముందు జారి పడిపోయింది. అక్కడ పెలాలు అమ్ముకునే ఇద్దరు వ్యక్తులు ఆ బ్రేస్‌లెట్ తమదేనని వాదనకు దిగగా, అక్కడే గత పదేళ్లుగా సోడా వ్యాపారం నిర్వహిస్తున్న కొంపల్లి రమేష్ అప్రమత్తమయ్యారు. వారి వద్ద నుండి ఆ బ్రేస్‌లెట్‌ను తీసుకొని, వెంటనే ఆలయ భద్రతా సిబ్బందికి (స్రాఫీ) సమాచారం అందించారు. హెడ్ కానిస్టేబుల్ మరియు హోంగార్డులు ఈ విషయాన్ని ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం బాధితుడి నుంచి వివరాలు సేకరించి, రసీదులను పరిశీలించిన అధికారులు.. ఆ బ్రేస్‌లెట్ ప్రణయ్‌దేనని నిర్ధారించుకున్నారు. ఆలయ ఈవో శ్రీ ఎస్. అంజనా రెడ్డి చేతుల మీదుగా సదరు భక్తుడికి బంగారు ఆభరణాన్ని అందజేశారు. సుమారు 8.130 గ్రాముల బరువున్న ఈ బ్రేస్‌లెట్ విలువ సుమారు రూ. 1.18 లక్షలు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. డబ్బుకు ఆశపడకుండా నిజాయితీగా వ్యవహరించిన వ్యాపారి రమేష్‌ను ఈవో ప్రత్యేకంగా అభినందించారు. ఆయనకు స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమయస్ఫూర్తితో వ్యవహరించిన ఎస్పీఎఫ్ సిబ్బందిని, హోంగార్డులను మరియు ఆలయ సిబ్బందిని ఈవో అభినందించారు.

# వేములవాడ పట్టణంలోనీ తిప్పాపూర్ గోశాలలో రైతులకు కోడెల పంపిణీ..

**- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి రైతులకు కోడెలను అందేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**





**వేములవాడ ప్రజాదివాస్ ఏప్రిల్ 07**రాజన్న కోడెలను రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం..దేశంలో ఎక్కడ లేని విధంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి సన్నిధిలో స్వామివారికి కోడెమొక్కు చెల్లించే సంస్కృతి ఉంది..అనేకమంది భక్తులు తమ కోరిన కోర్కెలు నెరవేరిన తర్వాత స్వామివారికి కోడెలను సమర్పిస్తారు..కోడెలను రైతులు తీసుకొని వారి వ్యవసాయ కార్యాలపాల్లో ఉపయోగిస్తారు..ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు ఉచిత కోడెలను పంపిణీ చేస్తున్నాం.. జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ పశు సంవర్ధక శాఖ దేవదాయశాఖ అధికారుల సమన్వయంతో రైతులకు కోడెలను పంపిణీ చేస్తున్నాం..రైతుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు స్వీకరించి పంపిణీ ప్రక్రియ చేపడుతున్నాం..రాజన్న ప్రసాదంగా స్వీకరించిన కోడెలను రైతులు వ్యవసాయ పనులకు ఉపయోగిస్తూ వాటిని సంరక్షించే బాధ్యత చేపట్టాలి.రైతులు తీసుకున్న కోడెలను అధికారులు అప్పుడుడప్పుడు తనిఖీ చేసి వాటి ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్నారు...రైతులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..కోడెల సంరక్షణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో గోషాలలో షెడ్డు నిర్మాణం, సీసీ వంటి అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నాం.త్వరలోనే 40 ఎకరాల్లో అధునాతన గోశాల నిర్మాణం చేపడతాం..

# మహిళా సంఘాల బలోపేతానికి చేయూత: మాజీ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి దంపతుల ఉదారత

**-రుద్రవరం గ్రామంలోని 64 సంఘాలకు సొంత ఖర్చులతో నేమ్ ప్లేట్ల పంపిణీ**



**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 07** మహిళా సంఘాల గుర్తింపు, నిర్వహణను సులభతరం చేసే ఉద్దేశంతో వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో మాజీ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, శారద దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు. గ్రామంలోని 64 మహిళా సంఘాలకు సంబంధించి సుమారు 20 వేల రూపాయల సొంత నిధులతో తయారు చేయించిన నేమ్ ప్లేట్లను (సంఘాల పేర్లు) బుధవారం మహిళా సంఘాల ప్రతినిధులకు అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రస్తుత సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి, ఉపసర్పంచ్ బెజుగం మహేష్, స్థానిక బ్యాంక్ మేనేజర్, ఏపీఎం (ఇ్రాపీ), మరియు మండల సమాఖ్య అధ్యక్షులు ముఖ్య అతిథులుగా పాల్గొని నేమ్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాంరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో మహిళా సంఘాలు క్రమశిక్షణతో పొదుపు చేస్తూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమని, వారి సంఘాల గుర్తింపు కోసం ఈ చిన్న సాయం చేయడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. సంఘాల పేర్లు స్పష్టంగా ఉండటం వల్ల రికార్డుల నిర్వహణలోనూ, బ్యాంక్ లావాదేవీల్లోనూ మహిళలకు సులభంగా ఉంటుందని అతిథులు కొనియాడారు. సొంత ఖర్చులతో సంఘాలకు అండగా నిలిచిన రాంరెడ్డి–శారద దంపతులకు మహిళా సంఘాల అధ్యక్షురాళ్లు, కార్యదర్శులు మరియు సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాలలో గుండెపోటు తో 3వ తరగతి బాలుడి మృతి..



**జగిత్యాల/ప్రజాదివాస్ ఏప్రిల్ 07** జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో 3వ తరగతి చదువుతున్న నిశాంత్ అనే 9 ఏళ్ల బాలుడు గుండెపోటుతో మృతి చెందాడు. వ్యవసాయ పొలం వద్ద శివాలయంలో అన్నదానం చేస్తుండగా నిషాంత్ ఒక్కసారి కుప్పకూలిపోయాడు. హుటాహుటిన ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యలోనే నిషాంత్ తుదిశ్వాస విడిచాడు. అయితే.. జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న చంద్రశేఖర్, నవిత దంపతులకు నిషాంత్ ఒక్కగానొక్క కొడుకు కావటం మరింత బాధాకరం.

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ....



**వీర్నపల్లి ఏప్రిల్ 7( ప్రజా దీవాస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్ణపల్లి మండల 108 అంబులెన్స్ ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రొగ్రాం మేనేజర్ భూమ నాగేందర్, డిస్ట్రిక్ట్ మేనేజర్ అరుణ్ కుమార్ లు ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు వెహికల్ కండీషన్,ఎమర్జెన్సీ డ్రగ్స్, ఈక్విప్మెంట్ ల పని తీరుని పరిశీలించారు. కేసు లా వివరాలు అడిగి తెలుసుకున్నారు, రికార్డ్స్ పరిశీలించారు. గోల్డెన్ అవర్ సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన వైద్యం అందించి హాస్పిటల్ కి షిఫ్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి విక్రమ్, పైలెట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సేవ చేయడమే నా దేయం... సర్పంచ్ రాకేష్



**వీర్నపల్లి ఏప్రిల్ 7 ప్రజా దివాస్** ప్రజలకు సేవ చేయడమే నా కర్తవ్యమని ఉపాధి హామీ కూలీలకు చల్ల ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా నాకు తెలపగలరన్నారు. ఉపాధి హామీ పను లు చాలా దూరంలో ఉండటం వలన వెళ్లడానికి ఇబ్బందిగా ఉందన్నారు. ఇప్పుడు సర్పంచి వెంటనే స్పందించి ట్రాక్టర్ ద్వారా వెళ్లడన్నారు. యదాంతరం ప్రైమరీ స్కూల్ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యా విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ కేసు విచారణ...

**సాక్షుల వాంగ్మూలం నమోదు చేసిన డిఎస్పి నాగేంద్ర చారి**



**వీర్నపల్లి ఏప్రిల్ 7 ప్రజాదివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలోనిఅడవి పదిర గ్రామానికి చెందిన జోగుల రోజా ఫిర్యాదు మేరకు వీర్నపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కాగా మంగళవారం రోజున డిఎస్పి కె నాగేంద్ర చారి  గ్రామంలో విచారణ చేసి సాక్షుల వాంగ్మూలాన్ని నమోదు చేసినారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేష్, ఎస్సై లక్ష్మణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ హోమియోపతి దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -07 ప్రజా దివాస్** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా ఈ నెల 10 వ తేదీన నిర్వహించబోయే కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆవిష్కరించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 10 వ తేదీన ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు యోగా అవగాహన శిబిరం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుందని, అనంతరం అంబేద్కర్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9.30 నుండి ఆయుష్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ విభాగం జిల్లా ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ డా.శశిప్రభ, మెడికల్ ఆఫీసర్ డా.కృష్ణవేణి, యోగా ట్రైనర్లు శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

## బోయినిపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



**బోయినిపల్లి మండలం/ప్రజాదివాస్ ఏప్రిల్ 07** బోయినిపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నూతన ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ మండల సర్పంచులు మరియు మండల అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ కార్యవర్గాన్ని ప్రకటించారు. కమిటీ చైర్మన్‌గా కత్తరపాక రవీందర్, వైస్ చైర్మన్‌గా గుంటి శంకర్, సభ నిర్వాహకుడిగా బొడ్డు తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా పెగ్గర్ల శేఖర్, సంయుక్త కార్యదర్శిగా గుడ్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే కార్యక్రమ నిర్వాహకుడిగా అక్కనపెల్లి కర్ణాకర్, క్యాషియర్‌గా తొంటి మధుకర్ బాధ్యతలు చేపట్టారు. కమిటీ ఆర్గనైజర్లుగా కన్నం రాజు, బత్తిని కమలాకర్, కన్నం సాగర్, అల్వాల అజయ్, ఎడపల్లి అంజయ్యలను నియమించగా, అడ్వైజర్లుగా దాసరి సుధాకర్, కొంకటి రమేష్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా జయంతి ఉత్సవాలను మండల వ్యాప్తంగా విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాపెల్లి శ్రీనివాస్

**- ప్రధాన కార్యదర్శిగా ఉల్లెందుల మల్లేశం**




**వేములవాడ/ప్రజాదివాస్ ఏప్రిల్ 07** టీయూడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రాపెల్లి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన నూతన కార్యవర్గం ఎన్నికల పోలింగులో రాపెల్లి శ్రీనివాస్ 16 ఓట్ల తేడాతో అమరగొండ కిషన్ పై ఘన విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా ఉల్లెందుల మల్లేశం ఆరు ఓట్ల తేడాతో కలీం పాషాపై గెలుపొందారు. కోశాధికారిగా గడీల ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా మదాం బాబు గెలుపొందారు. ఇదిలా ఉండగా, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడుగా కంకణాల సాయి శరత్ బాబు, కార్యవర్గ సభ్యులుగా కొక్కుల శ్రీనివాస్, ఎనగందుల నగేష్, ఖాజా నయిూముద్దీన్, గొంగళ్ళ రవికుమార్, తూపుకారి శ్రీనివాస్, పోకల ఆంజనేయులు, సయ్యద్ హబీబ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని గెలుపొందారని ఎన్నికల అధికారి రేగుల దేవేందర్, సహాయ అధికారి పారువెల్ల శ్రీనివాస్ ప్రకటించారు.

# ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుంది

**- దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఇందిరమ్మ భీమా పథకం అమలు**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**





**వేములవాడ ప్రజాదివాస్ ఏప్రిల్ 07** ప్రజా ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.. వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ పరిధిలో 40 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, పట్టణ అర్బన్ పరిధిలో 126 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అర్బన్ పరిధిలోని 13 లక్షల 60 వేల విలువ గల 43 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు.  ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడాతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా ఉన్నారని తెలిపారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో 5 లక్షల జీవిత బీమా కల్పించనున్నామని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు ఇస్తున్నామని వివరించారు. రూ.14, 600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు...రాజన్న ఆలయం నుంచి తిప్పాపూర్ బస్సు స్టాండ్ వరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు...ప్రజా ప్రభుత్వంలో గృహజ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన దగ్గర ఉంచుకొని విద్య విధానంలో పెను మార్పులు తీసుకువస్తున్నారు అన్నారు..రాష్ట్రంలో పేద ధనిక లేకుండా రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.. కానీ కొందరు ఇలాంటి మంచి పనిని చూసి ఓర్చుకోలేక సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ పోతున్నారని మరి మీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యాన్ని ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారూ... లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన సందర్భంలో వారు చెబుతున్న మాటలు ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయి అన్నారు... పేద ప్రజల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు.. గతంలో ఇందిరాగాంధీ ప్రారంభించిన పథకాలు నేటికీ కొనసాగుతుంది అని తెలిపారు..పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల రూపంలో నెరవేరుతుందని తెలిపారు.. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కులం మతం ప్రాంతం చూడకుండా పార్టీలకతీతంగా నిజమైన అర్హులకు మంజూరు చేసినట్లు తెలిపారు.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాత్రమే 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు..రాష్ట్రంలో త్వరలో అల్పాహార పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు విస్తరణ , ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందజేయనున్నదని వివరించారు.వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చి వేగంగా విస్తరిస్తున్న పట్టణానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని విప్ తెలిపారు

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సేకరించాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుపై ఏపీఎంలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, బుక్ కీపర్లకు ఐడీఓసీలో శిక్షణ




**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -07 ప్రజా దివాస్**రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుపై ఏపీఎంలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, బుక్ కీపర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ ఇవ్వగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యం క్వింటాలుకు రూ.2,389, కామన్ రకానికి క్వింటాలుకు రూ.2,369 గా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని వివరించారు. ఐకేపీ ఆద్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేయనున్న 136 కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు వేయించాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. తూకం వేసే యంత్రాలు, తేమ శాతం చూపే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగ్స్ సరిపడా సమకూర్చుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు ఇతర వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. సంబంధిత ఏఈఓ ధృవీకరించిన తరువాత కొనుగోలు చేయాలని, కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వద్ద రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, అధికారుల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ డీఎం నర్సింహరెడ్డి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఏపీఎంలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు వసతులు సద్వినియోగం చేసుకోవాలి

**- టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి**

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వేములవాడలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**



**వేములవాడ, ఏప్రిల్ -07  ప్రజా దివాస్** ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు, కిచెన్ లో ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఏ ఏ వంటకాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తమ కుటుంబంలో పిల్లలకు ఆహార పదార్థాలు ఎలా సిద్ధం చేస్తారో అలాగే ఇక్కడ విద్యార్థుల కోసం వండాలని ఆదేశించారు.అనంతరం 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులం దరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.